# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

సంపుటి : 9 సంచిక : 86 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 2 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 86 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 2 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

- 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- సూపర్ సిక్స్‌ను కొంతమంది ఎగతాళి చేస్తే తాము సూపర్ హిట్ చేశామని వ్యాఖ్య
- తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలనే ఆకాంక్షతో తాను కోరితే ప్రజలు కూటమి అభ్యర్థులను 164 సీట్లలో గెలిపించి తమకు అపూర్వ మద్దతును అందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇన్ని సీట్లు ఇవ్వడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను మరింత పెంచారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన 'పేదల సేవలో' ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారని, అయితే ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. గత 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. సంక్షేమం కోసం దేశంలో ఎవరూ ఈ స్థాయిలో నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలు కూడా ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఆయన తెలిపారు.ప్రతి ఏడాది రూ. 33 వేల కోట్ల చొప్పున ఐదేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో రూ.1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నామని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రతీ నెల 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 59 శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షన్లను ఎన్టీఆర్ ప్రారంభించగా, తమ ప్రభుత్వం వాటిని మరింత పెంచిందని ఆయన అన్నారు.గత పాలకులు పెన్షన్‌ను కేవలం రూ.250 మాత్రమే పెంచారని, కానీ కూటమి ప్రభుత్వం ఒకేసారి

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి

- రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలన్న ముఖ్యమంత్రి
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని వ్యాఖ్య
- నటనతో కష్టపడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

పెన్ పవర్ డెస్క్:ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లుగా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏలూరు జిల్లాలో 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,

వివరాలు 2లో..



బాపట్ల జిల్లాలో ఎగసిపడుతున్న అలలు...

## పలు బీచ్ ల మూసివేత

- తీవ్ర వాయుగుండంగా బలహీనపడిన దిత్వా తుపాను
- బాపట్ల తీరంలో ఎగసిపడుతున్న అలలు
- వాడరేవులో సముద్రం ముందుకు రావడంతో బీచ్‌ల మూసివేత
- నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలు

పెన్ పవర్ డెస్క్:దిత్వా తుపాను తీవ్ర వాయుగుండంగా బలహీనపడి నప్పటికీ, తుపాను అవశేషం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం అల్లకల్లోలంగా మారింది. ముఖ్యంగా బాపట్ల జిల్లాలోని వాడరేవు, రామాపురం సముద్ర

వివరాలు 2లో..



## కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు

- గుండ్లపాడు జంట హత్యల కేసులో కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కీలక పరిణామం
- విచారణకు పూర్తిగా సహకరిస్తానని వెల్లడించిన వెంకట్రామిరెడ్డి
- నిందితుడిని అదుపులోకి తీసుకోవాలని పోలీసులకు కోర్టు ఆదేశం
- ఇంకా లొంగిపోని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వివరాలు 2లో..

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

- కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హోటళ్లకు బెదిరింపులు
- రంగంలోకి దిగిన బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు
- ఇటీవలే కలెక్టరేట్, టీటీడీకి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన వైనం



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. నగరంలోని పలు హోటళ్లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపారు. దీంతో హోటళ్ల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వివరాల్లోకి వెళితే, తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో ఉన్న రెండు హోటళ్లకు బాంబు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ అందాయి. ఈ సమాచారం అందుకున్న హోటళ్ల నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆయా హోటళ్లకు

వివరాలు 2లో..

## కాంగ్రెస్‌కు శశి థరూర్ గుడ్ బై చెప్పనున్నారా?

### కీలక సమావేశాలకు డుమ్మా!



వివరాలు 2లో..

- వరుసగా రెండు కీలక సమావేశాలకు శశి థరూర్ గైర్హాజరు
- కాంగ్రెస్‌ను వీడతారంటూ ఊహాగానాల జోరు
- వచ్చే ఏడాది కేరళ ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యత

## విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం



- కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం
- హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు
- రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం

పెన్ పవర్ డెస్క్:విశాఖలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభమైంది. సుమారు రూ. 7 కోట్ల నిధులతో ఈ గ్లాస్ బ్రిడ్జిని కైలాసగిరిపై నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

- శీతాకాల సమావేశాల తొలిరోజే మోదీపై విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు
- గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ
- బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ
- మోదీ తీరు కపటత్వమంటూ జైరాం రమేశ్ ఫైర్



పెన్ పవర్ డెస్క్:పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి 'నాటకానికి' తెరలేపారని ఆయన

వివరాలు 2లో..

## ఢిల్లీ నీళ్లలో యురేనియం మాత్రమే కాదు... తీవ్రస్థాయిలో విష పదార్థాలు!

- ఢిల్లీ భూగర్భ జలాలపై సీజీడబ్ల్యూబీ తాజా నివేదిక హెచ్చరిక
- 15 శాతం నీటి నమూనాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం
- సీసం, నైట్రేట్, ఫ్లోరైడ్ వంటి ఇతర రసాయనాలు కూడా అధికం
- కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని నిపుణుల ఆందోళన



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగించేలా ఉంది. కేంద్ర భూగర్భ జల మండలి (%జ+ఔదీ%) 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది.యురేనియంతో పాటు నైట్రేట్, ఫ్లోరైడ్, సీసం (లెడ్) వంటి ఇతర విష రసాయనాలు కూడా అధిక మోతాదులో

వివరాలు 2లో..

## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు



- తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదన్న జగన్
- ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు.

వివరాలు 2లో..

## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

- 20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు
- సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక
- పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్

వివరాలు 2లో..



## పోటాపోటీ ఉచితాలు దేశానికి ప్రమాదకరం

### ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి హెచ్చరిక



- ఉచితాలు రాజకీయ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్య
- అప్పులు చేసి తాయిలాలు పంచడం భవిష్యత్ తరాలపై భారం
- ప్రధాని మోదీ సైతం ఇప్పుడు ఉచితాల బాట పట్టారని విమర్శ

వివరాలు 2లో..

# కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు

పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ8 నిందితుడిగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి సోమవారం పల్నాడులోని స్థానిక కోర్టులో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ఒంటరిగా కోర్టుకు వచ్చిన వెంకట్రామిరెడ్డి, న్యాయమూర్తి ఎదుట లొంగిపోతున్నట్లు తెలిపారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూనే, దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని స్పష్టం చేశారు. దీంతో, ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులు ఏ8, ఏ9 నిందితులుగా ఉన్నారు. గతంలో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందగా, దానిని పోలీసులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం రెండు రోజుల క్రితం వారి బెయిల్‌ను రద్దు చేసింది. రెండు వారాల్లోగా పోలీసుల ఎదుట లొంగిపోయి, విచారణకు సహకరించాలని ఆదేశించింది.

వెంకట్రామిరెడ్డి లొంగిపోయినప్పటికీ, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంకా లొంగిపోలేదు. సుప్రీంకోర్టు విధించిన గడువు ఇంకా ఉండటంతో ఆయన హైదరాబాద్ లేదా బెంగళూరులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ ఏడాది మే నెలలో వెల్దుర్తి మండలం గుండ్లపాడులో టీడీపీకి చెందిన ఇద్దరు సోదరులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 10 మందిపై కేసు నమోదు కాగా, పిన్నెల్లి సోదరులు కూడా నిందితులుగా ఉన్నారు. వెంకట్రామిరెడ్డి లొంగుబాటుతో కేసు దర్యాప్తు వేగవంతం కానుంది.

## ఎడిటర్ వ్యూ

## వైసీపీ ఇంటర్నల్ డిస్కర్షన్: అంబటితో ప్రయోజనం ఏంటి ..?

పార్టీ తరఫున గళం వినిపించే నాయకుల ద్వారా ఆ పార్టీకి మేలు జరగాలి. కనీసంలో కనీసం ఓటు బ్యాంకు అయినా.. దక్కాలి. పోనీ.. కొత్త ఓటు బ్యాంకు లేకపోయినా.. రాకపోయినా.. ఉన్న దానినైనా కాపాడుకునే ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో వైసీపీ నాయకులు కొందరు చేస్తున్న అతివిమర్శలు ఆ పార్టీకి శరాఘాతంగా మారుతున్నాయి. మాజీమంత్రి అంబటి రాంబాబు ఈ విషయంలో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారని.. వైసీపీ నాయకులే చెబుతున్నారు. అంబటి రాంబాబు చేస్తున్న వ్యాఖ్యలతో వైసీపీ నాయకుల మాట ఎలా ఉన్నా.. పార్టీ ప్రస్థానం, పార్టీ గ్రాఫ్ దారుణంగా దెబ్బతింటున్నాయని నాయకులు చెబుతున్నారు. గత నెలలో ఆయన తిరుమల పర్యటనకు వెళ్లి వచ్చాక చేసిన వీడియో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులు వేసింది. ఇదేసమయంలో వైసీపీ హయాంలో తిరుమలను భ్రష్టు పట్టించారన్న చర్చ మరోసారి తెరమీదికి వచ్చింది. దీంతో సదరు వీడియో ను తొలగించాల్సి వచ్చింది. ఇక, రాజధాని అమరావతికి భూములు మరిన్ని తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. రాజధానిని కేవలం మునిసిపాలిటీగా కాదు.. మహానగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న నేపథ్యంలో మరిన్ని భూములు అవసర మని చంద్రబాబు చెబుతున్నారు. అయితే.. దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పలేదు. వాస్తవానికి పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత.. మూడు రాజధానులను భుజాలపైకి ఎత్తుకున్నారు. దీంతో అమరావతి ఉద్యమం వచ్చింది వైసీపీ ఓటమికి ఇది ప్రధానంగా దారి తీసింది.

పోనీ.. ఆ తర్వాతైనా పార్టీలో మార్పు కనిపించాలి. ఇది ఎలా ఉన్నా.. మరోసారి అంబటి రాంబాబు అమరావతి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "నా కర్మ కాకపోతే ఏపీకి అంతర్జాతీయ స్థాయి రాజధాని దేనికి?మనం అంత గొప్పా?మనకి ఢిల్లీ కంటే పెద్ద రాజధాని అవసరమా?తినడానికి తిండి లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె కావాలంటే ఇదేగా?" అంటూ చాలా అవహేళనగా మాట్లాడారు. ఇది రాజధానిలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వచ్చింది. దీంతో పార్టీకి మరింత ఇబ్బంది తలెత్తింది. ఈ నేపథ్యంలో అంబటితో ప్రయోజనం ఏంటన్నది వైసీపీలో జరుగుతున్న చర్చ.

## పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టే నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. మంచి సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. తలసరి ఆదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 58 లక్షలకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొందరు నటనతో కష్టపడుతున్నట్లు కనిపిస్తారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణలో ప్రభుత్వం 10 ఎకరాల భూమిని వేలం వేస్తే రూ. 1,350 కోట్ల రాబడి సమకూరిందని, ఇదంతా గతంలో తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి వల్లే సాధ్యమైందని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో గూగుల్ సంస్థ రూ. 1.40 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిందని వెల్లడించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు చెప్పారు. అమరావతిని కూడా ఉద్యోగాల కల్పనకు కేంద్రంగా మార్చబోతున్నామని అన్నారు. మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తవుతాయని తెలిపారు. గత పాలకుల ఐదేళ్ల హయాంలో అభివృద్ధి ఊసే లేదని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనకు, కూటమి 18 నెలల పాలనకు వ్యత్యాసం ఉందని అన్నారు. జనవరిలోగా రాష్ట్రంలో గుంతల రోడ్లన్నీ పూడ్చి బాగు చేస్తామని, అవసరమైతే కొత్త రహదారులు నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవిని ప్రాజెక్టును తీసుకు వస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. జీవన ప్రమాణాలు పెరగాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. గంజాయిపై గత పాలకులు కఠినంగా వ్యవహరించలేదని ఆరోపించారు. గంజాయి డాన్‌గా మారిన ఒక మహిళ కూడా ఇప్పుడు బయటకు వచ్చారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రమాదకరమో ఈ ఒక్క ఘటన చూస్తే అర్థమవుతుందని అన్నారు. రైతులు డిమాండ్ ఆధారిత పంటలు వేసి ఎక్కువ ప్రయోజనం పొందాలని సూచించారు. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంభించాలని అన్నారు. డ్రోన్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ వ్యయాన్ని తగ్గించుకుని, దిగుబడి పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆక్వా కల్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 850 కోట్లను భరిస్తోందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని రైతులకు సూచించారు. కొబ్బరి, కోకో, కాఫీ వంటి పంటలు ఉన్నాయని, కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధి ఇస్తామని మాట ఇచ్చి దానిని అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని వెల్లడించారు. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఏలూరు వంటి జిల్లాలకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలని అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ కింద చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. కొల్లేరులో ఉన్న సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని చంద్రబాబునాయుడు అన్నారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లో నీటి ఎద్దడి సమస్య ఉండదని ఆయన అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు చూడాలని అన్నారు. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇవ్వడం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని చంద్రబాబునాయుడు అన్నారు.

## ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

- మొదటి పేజి తరువాయి

రూ. 4 వేల పెన్షన్‌ను ప్రకటించి అమలు చేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 15 వేల చొప్పున ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు కష్టపడవద్దనే ఉద్దేశంతో ఏడాదికి 3 నెలలు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించిన ఐదారు గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు.

స్త్రీ శక్తి ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, దీనికి రూ. 855 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. 16,347 మందికి డీఎస్సీ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ. 14 వేలు జమ చేశామని ఆయన అన్నారు. పంచసూత్రాల ఆధారంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కార్యాచరణను చేపట్టామని, ప్రతి రైతును కలిసి అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

### బాధితురాలికి భరోసా

ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గుడ్ల నాగలక్ష్మికి పెన్షన్ అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మి కొడుకు, కూతురు నాగపవన్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగపవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## కాంగ్రెస్‌కు శశి థరూర్ గుడ్ బై చెప్పనున్నారా?

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్‌కు, పార్టీ అధిష్ఠానానికి మధ్య విభేదాలు తారస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. పార్టీ నిర్వహించిన రెండు కీలక సమావేశాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంతో, ఆయన కాంగ్రెస్‌ను వీడతారనే ఊహాగానాలు తీవ్రమయ్యాయి. వచ్చే ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోనియా గాంధీ నివాసంలో నిన్న సాయంత్రం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా ముఖ్య నేతలందరూ ఈ భేటీలో పాల్గొన్నారు. తాను కేరళలో వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఉన్నందున సమావేశానికి రాలేకపోయానని థరూర్ మీడియాకు తెలిపారు. అయితే, నవంబర్ 18న జరిగిన మరో కీలక సమావేశానికి కూడా ఆయన అనారోగ్యం కారణంగా హాజరుకాలేదు. కానీ, అంతకుముందు రోజే ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన ఒక కార్యక్రమానికి ఆయన హాజరై, మోదీని ప్రశంసించడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. గతంలో పార్టీ అధ్యక్ష పదవికి ఖర్గేపై పోటీ చేయడం, జీ-23 బృందంలో సభ్యుడిగా ఉండటం, పలు జాతీయ అంశాలపై పార్టీ వైఖరికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడటం వంటివి అధిష్ఠానానికి, థరూర్‌కు మధ్య దూరాన్ని పెంచాయి. "కొందరికి దేశం కన్నా మోదీనే ముఖ్యం" అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు థరూర్‌ను ఉద్దేశించినవేనని భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, థరూర్ కాంగ్రెస్‌లో కొనసాగుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

## పోటాపోటీ ఉచితాలు దేశానికి ప్రమాదకరం

రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు 'రేవ్‌డీ కల్చర్' (ఉచితాల సంస్కృతి)ని తీవ్రంగా విమర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఇప్పుడు ఎన్నికల లాభాల కోసం అవే హామీలు ఇస్తున్నారని సుబ్బారావు ఎద్దేవా చేశారు. ఇది ఏదో ఒక పార్టీ వైఫల్యం కాదని, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే పాతుకుపోయిన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. హామీలు నమ్మశక్యంగా లేనప్పుడు ప్రజలు వాటిని విశ్వసించడం మానేస్తారని పేర్కొన్నారు.

ప్రతి ఉచిత పథకం ఒక రాజకీయ వైఫల్యానికి అంగీకారమేనని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రజలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించలేకపోతున్నాం, అందుకే ఈ తాయిలాలతో సర్దుకుపోవాలి" అని నేతలు చెప్పడమే దీని అర్థమని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదని, వాటి స్థానంలో నగదు బదిలీ హామీలపై చర్చ జరుగుతోందని విశ్లేషించారు.

ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పులు తీసుకురావడం మరింత ఆందోళన కలిగించే విషయమని, ఇది భవిష్యత్ తరాల పన్ను చెల్లింపుదారులపై భారం మోపడమేనని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆర్థిక దుస్సాహసాలను అడ్డుకోవాల్సిన ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని అన్నారు. పేదలకు వ్యతిరేకులుగా ముద్ర పడుతుందన్న భయంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను విమర్శించే సాహసం చేయలేకపోతోందని పేర్కొన్నారు.

## బాపట్ల జిల్లాలో ఎగసిపడుతున్న అలలు... పలు బీచ్ ల మూసివేత

- మొదటి పేజి తరువాయి

తీర ప్రాంతాల్లో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వాడరేవు వద్ద సముద్రం దాదాపు 4 అడుగుల మేర ముందుకు చొచ్చుకు రావడంతో తీర ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అలల తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తమై వాడరేవు, రామాపురం, కటారివారిపాలెం, పొట్టి సుబ్బయ్యపాలెం బీచ్‌లను పూర్తిగా మూసివేశారు. తీర ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పర్యాటకులను, స్థానికులను అటువైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దిత్వా' తుపాను క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ, దీని ప్రభావం దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై గణనీయంగా ఉంది. ఈ తుపాను ప్రస్తుతం చెన్నైకి 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని, రాబోయే 12 గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు తెలిపారు. అయినప్పటికీ, దీని ఫలితంగా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలతో పాటు దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఆయన స్పష్టం చేశారు.

### నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు

ఈ తుపాను కారణంగా నెల్లూరు జిల్లాలో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో జిల్లాలోని జనజీవనం స్తంభించింది. నగరంలోని అయ్యప్పగుడి వద్ద ప్రధాన రహదారి నీట మునగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తల్పగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కావలిలో అత్యధికంగా 13 సెంటీమీటర్ల

వర్షపాతం నమోదు కాగా, సంగం, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, ఆత్మకూరు వంటి పలు మండలాల్లోనూ కుండపోత వర్షం కురిసింది. ఇప్పటికే సోమశిల, కండలేరు జలాశయాలు నిండుకుండలా మారడంతో అధికారులు వరద నీటిని పెన్నా నదిలోకి విడుదల చేస్తున్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

- మొదటి పేజి తరువాయి

ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "గడిచిన 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలా పెద్దది" అని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12 బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తుచేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాల కన్నా తక్కువ సమయంలో, మరికొన్నింటిని అసలు చర్చ లేకుండానే పాస్ చేశారని విమర్శించారు. 'రైతు వ్యతిరేక నల్ల చట్టాలు', జీఎస్టీ, భారత పౌర భద్రతా నియమావళి వంటి వివాదాస్పద చట్టాలను పార్లమెంటులో బుల్డోజ్ చేశారని మండిపడ్డారు. మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో చర్చకు పట్టుబట్టినప్పుడు, విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు ప్రధాని మౌనంగానే ఉన్నారని ఖర్గే దుయ్యబట్టారు. ప్రస్తుతం జరుగుతున్న 'ఎస్ఐఆర్' ప్రక్రియలో పనిభారం కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం' వంటి తీవ్రమైన అంశాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబడుతున్నామన్నారు. ఇకనైనా బీజేపీ దారి మళ్లించే నాటకాలకు స్వస్తి పలికి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు, దేశ వనరుల దోపిడీ వంటి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు. ఇదే అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "ప్రధాని ఎప్పుడూ పార్లమెంటుకు హాజరుకారు, విపక్షాలతో చర్చించరు. కానీ, ప్రతి సమావేశానికి ముందు పార్లమెంట్ బయట నిలబడి దేశానికి గొప్ప సందేశాలు ఇస్తారు. సభ సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని కోరతారు. ఇదంతా కపటత్వం కాదా?" అని ప్రశ్నించారు. పార్లమెంట్ సజావుగా నడవకపోతే దానికి పూర్తి బాధ్యత ప్రధాని మొండి వైఖరిదేనని స్పష్టం చేశారు. "అందరికంటే అతిపెద్ద నాటకాలరాయుడు ప్రధానే" అంటూ జైరాం రమేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20 రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందని అన్నారు. కేవలం 15 రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు ప్రజల కోసం నిర్వహిస్తారని, ప్రతిపక్షాలు ప్రజల తరఫున గళం విప్పడానికి అవకాశం ఉండాలని అన్నారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి లోక్ సభ స్పీకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఎన్డీయే ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలను నిలువరించడం ద్వారా సభను అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని కోరారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శీతాకాల సమావేశాలను కుదించడం చూస్తుంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకున్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ శుఖ్‌దేవ్ భగత్ అన్నారు. జవాబుదారీతనం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

## విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

ఈ గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. ఈ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. గ్లాస్ బ్రిడ్జ్ ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. 250 కి.మీ. వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. గ్లాస్ బ్రిడ్జ్ పైకి ఒకేసారి 40 మంది ఎక్కవచ్చు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకుని నిలబడేలా గ్లాస్ బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు. కైలాసగిరిపై త్వరలోనే త్రిశూల్ ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

## ఢిల్లీ నీళ్లలో యురేనియం మాత్రమే కాదు... తీవ్రస్థాయిలో విష పదార్థాలు!

- మొదటి పేజి తరువాయి

ఉన్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది. దేశంలోనే అత్యధికంగా 9.3 శాతం నీటి నమూనాల్లో సీసం ఉన్న ప్రాంతంగా ఢిల్లీ నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వ్యవసాయంలో వాడే ఎరువులు, శుద్ధి చేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు భూమిలోకి ఇంకడం వల్లే నైట్రేట్, సీసం వంటివి నీటిలో కలుస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ కలుషిత నీటిని దీర్ఘకాలం పాటు తాగడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఎముకల బలహీనత, చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజలు తమ ఇళ్లలోని బోరు నీటిని తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలని, శుద్ధి చేయడానికి ఆర్వో వంటి అధునాతన ఫిల్టర్లను ఉపయోగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా భూగర్భ జలాల వాడకంపై నియంత్రణ విధించి, కాలుష్య నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది" అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన "పోర్టులతో ఏపీ గతిని... స్థితిని మార్చిన జగనన్న" అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

- మొదటి పేజి తరువాయి

చేరుకున్నారు. అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. అయితే, అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితమే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యాలయం, రైల్వే స్టేషన్‌కు కూడా ఇలాగే ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అప్పుడు కూడా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పుడు మళ్లీ హోటళ్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఇది ఆకతాయిల పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## గౌతమి నగర్‌లో పారిశుద్ధ్య నిర్వహణ లోపాలు: ప్రజలు అసహనం



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్ 01:**కొత్తపేట గ్రామంలోని గౌతమి నగర్ వీధిలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీలు మూసుకుపోవడంతో మురుగు నీరు రోడ్ల మీదికి చేరి దుర్వాసన వ్యాపిస్తోంది. చెత్త, వ్యర్థాలు భారీగా డ్రైనేజీలో పేరుకుపోవడంతో వ్యర్థాలు కుళ్లిపోయి దోమలు వ్యాపించి ఆరోగ్య సమస్యలు అధికమయ్యే పరిస్థితి ఏర్పడింది. దోమల ప్రబలంతో పిల్లలు, వృద్ధులు జ్వరం, నీరసం వంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని చోట్లనీటితో నిండిన రహదారుల కారణంగా వాహనాలు, నడిచే ప్రజలకు రాకపోకలు కష్టసాధ్యమైపోయాయి.వర్షం వచ్చిన ప్రతి రోజు ఈ పరిస్థితిని భరిస్తున్నామని, అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని నివాసితులు వెల్లడిస్తున్నారు. వెంటనే డ్రైనేజీలను శుభ్రపరచి చెత్తను తొలగించి పారిశుద్ధ్య నిర్వహణను క్రమబద్ధీకించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాలని గౌతమి నగర్ జనాభా డిమాండ్ చేస్తోంది.

## రాత్రిళ్ళు రెచ్చిపోతున్న ఇసుకాసురులు

## కొమ్ముకాస్తున్న నేతలు రెవెన్యూ అధికారులు



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 01:** ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టగా దీన్ని కొందరు వ్యాపారంగా మలుచుకుని రాజకీయ పలుకుబడితో రాత్రి వేళల్లో సైతం రవాణా చేస్తూ జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు. సీతానగరం మండలంలోని సీతానగరం కైలాసగిరి ర్యాంపు నుండి గత కొద్ది రోజులుగా అక్రమార్కులు పోటా పోటీ ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. నదిలో ఇసుక తోడుతున్నది. రవాణా చేస్తున్నది ఎవరి అడ్డాలో ఎవరు ప్రశ్నిస్తున్నారనే విషయాలపై ఏర్పడుతున్న వివాదాలు ముదురుతున్నాయి. సమస్యలు పోలీసుల రెవెన్యూ అధికారుల దృష్టికి పోవడం తిరిగి నేతలు ఫోన్లు చేయడం వాహనాలను వదిలేయడం జరుగుతూ వస్తోంది. సాయంత్రం 6 గంటల నుండి గ్రామ నౌకర్లను ముందుగా ఏట్లోకి పంపించి తర్వాత రాజకీయ ప్రతాపం చూపిస్తున్నారు. ఈ తతంగమంతా గత కొద్ది రోజులుగా జరుగుతుండగా ఈ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీనిలో కొంతమంది అధికారులు నాయకులు అండదండలతో పాటు కాసులకు తలగొగ్గి ఈఅక్రమ రవాణా చేస్తున్నారని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారులు నాయకులు చట్ట ప్రకారం చర్యలు చేపట్టి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు లేకుండా చూడాలని ప్రజలు నాయకులు కోరుతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా సజావుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 1 :**జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ సోమవారం సజావుగా సాగిందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గాంధీపురం-1లోని సుబ్బారావుపేటకు చెందిన నామాల రామాయమ్మ (78) ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ సొమ్ము పంపిణీని కలెక్టర్ కీర్తి చేకూరి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా మొత్తం 2,34,520 మంది లబ్ధిదారులకు రూ. 102.64 కోట్లను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి వద్దకే అందజేస్తున్నట్లు వివరించారు.
గత మూడు నెలల పెన్షన్ తీసుకొని వారికి కూడా ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అంద జేయడంతో రామాయమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.బయోమెట్రిక్ లేదా ఐరిష్ గుర్తింపులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారుల కోసం ప్రత్యేకంగా పెన్షన్ పంపిణీ అధికారులు బయోమెట్రిక్ నిర్ధారణ ద్వారా సొమ్ము అందజేస్తున్నట్లు సిబ్బంది వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఏ ఒక్క లబ్ధిదారుని కూడా మిస్ కాకుండా ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, ఆర్.ఎమ్.సి సెక్రటరీ శైలజా ఇతర అధికారులు, వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.



## హెచ్ఐవి-ఎయిడ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం

### కలెక్టర్ దినేష్ కుమార్




**రంపచోడవరం, పెన్ పవర్ డిసెంబర్ 1:**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఏజెన్సీలో హెచ్ఐవి-ఎయిడ్స్ నిర్మూలనకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణం నుండి కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ అవగాహన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు.
ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, సాధారణ సహవాసం, భోజనం ద్వారా సంక్రమించదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంజక్షన్ల మార్పిడి, రేజర్ బ్లేడ్ల పునర్వినియోగం వంటి నిర్లక్ష్యాలు ప్రమాదకరమని హెచ్చరించారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారి పట్ల వివక్ష చూపకూడదని, ఏఆర్టీ మందులు వాడే వారికి ధైర్యం చెప్పాలని సూచించారు.
విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎయిడ్స్ నిరోధంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. .ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,ఎయిడ్స్ కంట్రోలర్ అధికారి ప్రసన్న కుమార్, డి ఎల్ డి ఓ కే కోటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ శ్రీనివాసరావు, తహసిల్దార్ పి.బాలాజీ,వైద్య అధికారులు వినోద్, శ్వేత,ఏ ఎం ఓ భాస్కరరావు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి గుడ్ల తులసీదాస్,డిప్యూటీ ఎంపీడిఓ వై. రాజు,వైద్యశాఖ అధికారులు బి.మార్గదర్శి,లవకుశ,ప్రసాద్, జ్యోతి రాజు, నీరజ, డిఈ లు రమేష్, జయంతి,భవాని ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశం




**రంపచోడవరం/గంగవరం, డిసెంబర్ 1:** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను మండల తహసిల్దార్ స్థాయిలోనే పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులకు సూచించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రివ్యూ సమావేశంలో 11 మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, ఆర్ఐలు, వీఆర్ఓలు పాల్గొన్నారు.పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే దరఖాస్తులను అర్హత ప్రకారం వేగంగా పరిష్కరించాలని, పట్టాదారు పాస్‌బుక్స్, సర్టిఫికెట్లు, వారసత్వ భూముల మ్యూటేషన్ వంటి రికార్డు సమస్యలను సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను డివిజన్, జిల్లా స్థాయికి నివేదించాలని తెలిపారు.ఇంటి స్థలాల కేటాయింపు, ఫారెస్ట్ క్లియరెన్స్, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వరి కోతకు హార్వెస్టర్లు, వర్షపాతం, బిఎల్వోల మ్యాపింగ్ వంటి అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల బాధితులకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ కాలనీల ఏర్పాటుపై కూడా అధికారులు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పూజ, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళ వందనం సహా పలువురు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## రచయిత, నటుడు , విమర్శకులు పతివాడ సూర్యనారాయణ మృతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 1** ప్రముఖ రచయిత, విమర్శకుడు, నటుడు, సోషలిస్టు, వాణిజ్య పన్నుల శాఖ విశ్రాంత డిప్యూటీ కమిషనర్ పతివాడ సూర్యనారాయణ (94) హైదరాబాద్ లో ఆదివారం రాత్రి వృద్ధాప్యంతో కన్నుమూశారు. ఆయనకు కుమారుడు రాజశేఖర్, కుమార్తె రాధిక ఉన్నారు. అమెరికాలో ఉంటున్న రాజశేఖర్ రేపటికి హైదరాబాద్ చేరుకుంటారు. బుధవారం అంత్యక్రియలు జరుగుతాయి.
రాజమండ్రికి చెందిన పతివాడ విద్యార్థి దశ నుంచి చురుకైన కార్యకర్తగా ఉండేవారు. విద్యార్థి కాంగ్రెస్ నాయకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య శిష్యుడిగా పలు ఉద్యమాల్లో పాల్గొన్నారు. అప్పట్లో న్యాయవాదిగా వెలుగొందుతున్న ఎల్లారెడ్డి కుమార్తె విజయలక్ష్మిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. ఈ దంపతులు పలు సేవా సంస్థలతో అనుబంధం పెంచుకుని అవిభక్త ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పేరుగాంచారు. కుమార్తె రాధికను ప్రఖ్యాత ఆంధ్ర నాట్య కళాకారిణిగా తీర్చిదిద్దారు. అప్పటి రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ ఆహ్వానం మేరకు రాష్ట్రపతి భవన్ లో రాధిక ప్రదర్శన నిర్వహించి అభినందనలు అందుకున్నారు.
పతివాడ పలు నాటక పరిషత్ పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. స్థానిక ప్రకాశం నగర్ లోని వారి స్వగృహంలో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసి ఇటీవల వాటిని ఉండవల్లి అరుణ కుమార్ బుక్ బ్యాంక్ కు బహూకరించారు. సినీ నటులు రావు గోపాలరావు, జగ్గయ్య, జమున, డాక్టర్ సి.నారాయణరెడ్డి వంటి ఉద్దండులతో పాటు కేంద్ర మాజీ మంత్రిఎస్.బి.పి. బి.కె. సత్యనారాయణ రావు, మాజీ ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి, పలువురు విద్యా వేత్తలు పతివాడ సూర్యనారాయణను అభిమానించి సన్నిహితంగా వ్యవహరించే వారు. తెలుగు నాటక రంగం పై, అద్దాన, ఉద్దాన పతనాలపై సాధికారికత గల పతివాడ పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై విశ్లేషణాత్మక ప్రసంగాలు చేశారు. ఎన్నో సన్మానాలు, సత్కారాలు, అవార్డులు అందుకున్నారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఎమ్.పి. ఉండవల్లి అరుణ కుమార్, మాజీ ఎమ్.ఎల్.ఎ. రౌతు సూర్యప్రకాశరావు, తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన పవిత్ర ఆత్మకు సద్గతులు సంప్రాప్తించాలని పలువురు ప్రార్థించారు.

## ఉచిత పథకాలు వినాశనమని పవన్ చెప్పటంలో ఆంతర్యం ఏమిటి ?



రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ విమర్శ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 1:**చంద్రబాబు కూటమిలో అధికారాన్ని అనుభవిస్తున్న పవన్ కళ్యాణ్ నాడు ఉచిత పథకాలు కోసం ప్రచారం చేసారని, నేడు అవి ప్రజల భవిష్యత్ కు వినాశనవని చెప్పటం వెనుక ఆంతర్యం ఏమిటని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు. ఉచిత పథకాలు మోసం అంటూ చంద్రబాబు కూటమిని పవన్ కళ్యాణ్ విమర్శిస్తున్నారా అని సందేహం వ్యక్తపరిచారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడారు. పల్లె బాట 2.0 సభలో పవన్ కళ్యాణ్ ఉపన్యాసాలు చూస్తే ఒక నాయకుడిగా అభిమానులకు, యువత కు స్ఫూర్తి గా నిలవాల్సింది పోయి, వారిని తీవ్ర భావజాలం వైపు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని విమర్శించారు. బాధ్యతాయుత పదవిలో ఉన్న నాయకుడిగా, తల్లి దండ్రులకు, దేశానికి గర్వపడే విధంగా యువత, తన అభిమానులు వుండాలని బోధించడం మాని, రాజకీయ ప్రత్యర్థులను భయభ్రాతులకు గురిచేయాలని పిలుపులివ్వడం శోచనీయమన్నారు. పవన్ కళ్యాణ్ తన ఉపన్యాసాలతో యువతను, అభిమానులను సంఘ విద్రోహులుగా పురిగొల్పేలా ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. తన అభిమానుల దాటికి ప్రధానమంత్రి ప్రత్యేక భద్రతా దళాలే ఆంధ్రప్రదేశ్ లో భయపడుతున్నాయని బహిరంగంగా పవన్ కళ్యాణ్ ఉపన్యాసాలివ్వటాన్ని మేడాఎద్దేవా చేసారు. భాధ్యత రాహిత్యం గా పవన్ పి ఎం దళాలను రాజకీయాల్లోకి లాగడం పై పి ఎమ్ ఓ కార్యాలయం తీవ్రంగా పరిగణించాలని కోరారు. పవన్ కళ్యాణ్ వింత మాటలు గమనిస్తున్న ఆంధ్ర ప్రజలు నవ్వుకుం టున్నారని ఆయన అన్నారు. పవన్ మాటలకు చేతలకు అస్సలు పొంతన లేకపోతుందని, ప్రత్యామ్నాయ రాజకీయ మార్పుకు ఆంధ్ర ప్రజలు నడుం బిగిం చాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ ఎమ్ డి హుస్సేన్ , దుద్దే సురేష్ , కారుమూరి యుగంధర్ , దోషి నిషాంత్ , వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , సుంకర వెంకట భాస్కర రంగారావు , చల్లా సాంబశివరావు, చల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ ఎన్ క్యాంపస్‌లో ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 1:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ ఎన్ క్యాంపస్‌లోని ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. హరి బాబు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. క్యాంపస్ ప్రిన్సిపాల్ ఎస్. ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అపోహలు నివారించుకోవడం, నిరోధక చర్యలు చేపట్టడం, బాధితులను సహానుభూతితో చూచే దృక్పథం ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు. యువతలో అవగాహన పెంపొందితేనే హెచ్ ఐవి వ్యాప్తిని తగ్గించవచ్చని ఆమె పేర్కొన్నారు.డీసీఎంఎస్ విభాగం అధ్యాపకుడు వై. మనోజ్ దేవ విద్యార్థులకు హెచ్ ఐవీ వ్యాప్తి మార్గాలు, ప్రపంచ వ్యాప్తంగా తీసుకుంటున్న చర్యలు, తమిళనాడులో అమలు చేసిన విజయవంతమైన మోడల్ వంటి అంశాలను శాస్త్రీయంగా వివరించారు. సురక్షిత లైంగిక అలవాట్లు, రక్షణ పద్ధతులు, యువతలో బాధ్యతాయుత ప్రవర్తన అత్యంత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. కె. జోసెఫ్ స్టీఫెన్, డా. బి. రామ్ గోపాల్, నాన్-టిచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నగూడెం నిర్వాసితులకు బియ్యంఅందించాలి.



- పలుమార్లు చెప్పినాపట్టించుకోని ప్రభుత్వఅధికారులు
- రామన్నగూడెం ఆర్.అండ్.ఆర్.కాలనీ,నిర్వాసితులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.1:** మండలంలోనితుమ్మిలేరు,పంచాయితీపరిది లోనికొండేపూడి,కొల్లూరు,తుమ్మిలేరు,పోచవరం, చొక్కనపల్లి గ్రామాల పోలవరంనిర్వాసితులకు ఏలూరుజిల్లా బుట్టాయిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామ పరిధిలోపునరావాసగృహా లకుసంబంధించినకాలనీలనుఇవ్వడంజరిగింది. ఐదుగ్రామాల నిర్వాసితులకు మేముఅన్ని సౌక ర్యాలుకల్పిస్తాము.మీరు అక్కడకు వెళ్ళండి అని చెప్పి,నిర్వాసితులను సంబందితఅధికారులు తరలించారు.నిర్వాసితులుకాలనీ గృహాల్లోనివాసం ఉంటున్నారు.నిర్వాసితులు పాత గ్రామానికివెళ్లా లంటేసుమారు290కిల్లోమిటర్లుదూరంఉంటుంది.ప్రతినెలప్రభుత్వం ఇచ్చేరేషన్,బియ్యంకోసం ప్రతినెలకిరాయి వాహనాలకు పదహారువేలరూపాయలు చెల్లించి,రేషన్ బియ్యం తీసుకొని వస్తున్నారు.ప్రయాణం చేసేమార్గంలో ఏదైనాజరగరానిది,జరుగితే మాకుటుం బానికి భరోసా లేదు.మా కాలనీనిర్వాసితులకు రేషన్,బియ్యం బదిలీచేసి ఇవ్వండి.అంటూ పలుమార్లు సంబంధితఅధికారులు తెలియజేయడం జరిగింది. కాలనీనిర్వాసితులను పట్టించుకోవడంలేదు.నిర్వా సితులలో10వ తరగతి. ఇంటర్మిడియేట్.డిగ్రీ,వరకు మాచదువులు అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే చదువుకున్నాము. తెలుగుదేశం.బి.జె.పి.జనసేన,పార్టీలకూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చిన మాటప్రకారం పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తామని అన్నారు.రంపచోడవరం కేంద్రంగా రంపచోడవరం నియోజకవర్గంలోఉన్న12మండలాలు కలిపి జిల్లాగా చేయడం చాలా సంతోషం,పోలవరం జిల్లా అని నామకరణం చేసి,పోలవరం నియోజకవర్గం లోని ఉన్నఏజెన్సీ మండలాలను కలపకుండా పోలవరం జిల్లాఅని పేరు పెట్టడం సమంజసం కాదు.రంపచోడవరం పోలవరం నియోజకవర్గాన్ని కలిపి ఏజెన్సీ జిల్లాగా చేయాలని,అప్పుడే పోలవరం నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని,రామన్నగూడెం ఆర్.అండ్.ఆర్.కాలనీ వాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఆదివాసీ కొండారెడ్డి సంఘం ప్రతినిది వేట్ల ముత్యాల రెడ్డి,స్థానిక సర్పంచ్ అందెల సీతారామిరెడ్డి,విన్నెల పోసిరెడ్డి,వాళ్ళ రాజేంద్రరెడ్డి, పోలవరంనిర్వాసితులు పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 01:** ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వై ద్యం అందజేయడమే లక్ష్యమని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామిపరిజ్ఞేయ నందజీ మహారాజ్ అన్నారు. సోమవారం సీతానగరం మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో డాక్టర్ యన్నమని రామచంద్ర రావు, శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ రమేష్ బాబు, రామకృష్ణ గిరిజన సంచారా వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 250 మంది రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో రోగులకు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యోగానంద నేత్రాలయం ప్రోగ్రాం మేనేజర్ నక్కా చంటి బాబు, ఆశ్రమ ప్రతినిధి కుమారి జి సుశీల,యన్నమని వెంకట నారాయణ, వాలంటీర్ ఆత్మల వీరఘవరావు, రిటైర్ టీచర్, రామకృష్ణ మిషన్ కోఆర్డినేటర్ కానుమోను శీను వాస్, రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గీతా జయంతి వేడుకలు వైభవంగా..

**వాడపల్లి క్షేత్రంలో మహిళా సంఘం సంపూర్ణ గీతాపారాయణం**



**ఆత్రేయపురం పెన్ పవర్ డిశంబర్ 1:** తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో గురువారం గీతా జయంతి వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం మహిళా సంఘం సభ్యులు ఆలయ ప్రాంగణంలో సంపూర్ణ భగవద్గీతా పారాయణం నిర్వహించడం విశేషం. ఉదయం ప్రత్యేక పూజలు, వేదఘోషాల మధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం మహిళా సంఘం సభ్యులు 18 అధ్యాయాల గీతా శ్లోకాలను అనునయంగా పారాయణం చేస్తూ ఆలయ వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చారు. శ్లోక ఘోషణలతో ప్రాంతమంతా భక్తి స్పందనలతో మార్మోగింది.

కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. గీతా మహత్యాన్ని పురోహితులు వివరిస్తూ ధర్మాచరణ, నిష్కామకర్మలు మనిషి జీవితాన్ని నిర్మాణం చేస్తాయని చెప్పారు. మహిళా సంఘం సభ్యులు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రశంసనీయం అని ఆలయ అధికారులు అభినందించారు.

గీత పారాయినం చివరగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

గీతా జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో గురువారం గీతా జయంతి వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం మహిళా సంఘం సభ్యులు ఆలయ ప్రాంగణంలో సంపూర్ణ భగవద్గీతా పారాయణం నిర్వహించడం విశేషం.ఉదయం ప్రత్యేక పూజలు, వేదఘోషాల మధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం మహిళా సంఘం సభ్యులు 18 అధ్యాయాల గీతా శ్లోకాలను అనునయంగా పారాయణం చేస్తూ ఆలయ వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చారు. శ్లోక ఘోషణలతో ప్రాంతమంతా భక్తి స్పందనలతో మార్మోగింది.కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. గీతా మహత్యాన్ని పురోహితులు వివరిస్తూ ధర్మాచరణ, నిష్కామకర్మలు మనిషి జీవితాన్ని నిర్మాణం చేస్తాయని చెప్పారు. మహిళా సంఘం సభ్యులు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రశంసనీయం అని ఆలయ అధికారులు అభినందించారు.
చివరగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. గీతా జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

## వర్షాలను కూడా లెక్కచేయకుండా జోరుగా పెన్షన్లు పంపిణీ



**ఏలూరు డిసెంబర్ 1 పెన్ పవర్ :** పెదవేగి మండలం, అమ్మపాలెం గ్రామంలో తుఫాను ప్రభావం కారణంగా జోరుగా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా ఉదయం 6:30 గంటలకే ఒకటో తేదీన ఇంటివద్దనే పింఛన్లు సచివాలయం సిబ్బంది పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎన్.రవి కిషోర్ గ్రామంలోని అర్హులైన వారందరికీ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో సోమవారం అమ్మపాలెం గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులైన పోలిశెట్టి.వీరయ్య, పామర్తి.శ్రీనివాసరావు (డి ఏస్ ఆర్) చందు.గంగాధరావు, మరియు సంక్షేమ సహాయకులు ఏ. మురళి మోహన్ కృష్ణ లతో కలిసి ఇంటింటికి వెళ్లి పేస్ ద్వారా ఫోటో తీసుకోని,పించన్లను పంపిణి చేశారు,పింఛన్లు ప్రొద్దుప్రొద్దున్నే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పింఛన్ పంపిణి చేసిన ఉద్యోగులను చూసి అవ్వ, తాతలు చాలా సంతోషించారు.

## సామాజిక పింఛన్లు సకాలంలో పంపిణీ చేయాలి: కలెక్టర్ దినేష్ కుమార్



**రంపచోడవరం, పెన్ పవర్,డిసెంబర్ 1 :** ఏజెన్సీ ప్రాంతాల్లో సామాజిక భద్రతా పింఛన్లు ప్రతి అర్హ లబ్ధిదారుడికి సకాలంలో అందేలా చూడాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం రంపచోడవరం ఎస్టీ కాలనీలో కోసు కృష్ణకుమారి, తీగల వెంకటేష్‌లకు పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింఛన్ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఉదయం నుంచే జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైందన్నారు.

పింఛన్ పంపిణీ సందర్భంగా లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని హెచ్చరించారు. ఎవరికైనా లంచాలు అడిగినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పింఛన్లు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని లబ్ధిదారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, తహసిల్దార్ పీ. బాలాజీ, సర్పంచ్ యం. బోజ్జయ్య, డీ.ఎల్.డి.వో కే. కోటేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై. రాజు, ఏవో జయంతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, వీఆర్వోలు చిన్నరాజు, శివకుమార్, వార్డ్ మెంబర్ పని తదితరులు పాల్గొన్నారు.

## దోసకాయలపల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీ ఎమ్మెల్యే బత్తుల..



**కోరుకొండ, పెన్ పవర్, డీసెంబర్ 1:** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం దోసకాయల పల్లి గ్రామంలో సోమవారం ఉదయం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్ధిదారులకు పెన్షన్ అందేలా చేస్తున్నామని అంకితభావం నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము,మార్ని బుజ్జి, కర్రీ రాజారావు, దారా రాంబాబు, పాకా కిషోర్, నాగేశ్వరరావు, చల్లా శ్రీనివాస్, అనసూయ లక్ష్మి, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 1.** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కూనవరం,కూటూరు పీహెచ్సీ లా నందు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటూరు డాక్టర్ మూర్తి,కూనవరం డాక్టర్ రాజీవ్,డాక్టర్ శ్రీనివాసమూర్తి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని ముఖ్యంగా సురక్షితం కానీ లైంగిక సంబంధాల వలన ఎక్కువగా వస్తుంది కావున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.తల్లికి హెచ్ఐవి సోకినప్పటికీ బిడ్డకు వ్యాధి వ్యాప్తి చెందకుండా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వ్యాధి సోకినప్పటికీ మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని సూచించారు. ఆయుష్షును పొందడానికి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరు అవగాహనతో మాత్రమే ఈ వ్యాధిని తరిమికొట్టాలని అన్నారు.వ్యాధి వ్యాప్తి చెందిన వ్యక్తిని సమాజం నుంచి తరిమేయకుండా అందరితో కలిసి జీవించే విధంగా ప్రతి ఒక్కరూ ఉండాలని,కలిసిమెలిసి ఉన్న ఈ వ్యాధి సోకదని,రోగికి ప్రతి ఒక్కరూ మానసిక ధైర్యానివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సూపెర్వైసర్లు డి శ్రీనివాస్,జి సీతమ్మ, హెచ్ఏ రాము,హెచ్ఎ బజారు,ఏఎన్ఎం రాధా, అరుణ,లలిత,ఆరోగ్య కార్య కర్తలు,ఆశాలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రించడంలో అధికారుల నిర్లక్ష్యం



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 01:** ప్రధానమైన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. సీతానగరం మండలంలోని బస్టాండ్ సెంటర్ నుండి మూడు బొమ్మలు సెంటర్ వరకు వ్యాపార సంస్థల నిర్వాహకుల తీరుమారక పోవడంతో పాటు రోడ్లపైనే వాహనాల పార్కింగ్ తో ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రోడ్డు ఇరువైపులా పలు వ్యాపారాలుసాగుతున్నాయి.నిత్యం భారీ వాహనాలు వేలాదిగా తిరుగుతుంటాయి. దీంతోపాటు మితిమీరిన వాహనాల వేగంతో బాటసా రులు, వాహనదారులు ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.రహదారులు చాలా వరకు ఆక్రమణలకు గురయ్యాయి. పైగా ట్రాఫిక్ రద్దీ పెరిగింది. దీంతో పాటు ఆవుల సంచారం కూడా అధికమే. రహదారులపై ఆవుల సంచారంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీంతో జనం అవస్థలకు గురవుతున్నారు.ప్రధాన రహదారులన్నీ నిత్యం రద్దీగా ఉంటాయి. వాహనాలు అధికమే. వ్యాపారా లన్నీ రహదారులపై కొనసాగుతున్నాయి. ఎవరినీ ఏమీ అనలేని పరిస్థితి ఏర్పడింది. పెరిగిన వాహనాల రాకపోకలతో రహదారులన్నీ జామ్ అవుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది ప్రజల విజ్ఞప్తి.

## ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు..

- ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్01:** పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందనిరాజానగ రం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బల రామ కృష్ణ పేర్కొన్నారు. మండలంలోని బొబ్బిలంక కాటవరం చినకొండేపూడి రఘుదేవపురం గ్రామాల్లోఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా నిరుపేద లబ్ధిదారులకు ఎమ్మెల్యే బల రామకృష్ణ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి లబ్ధిదారుడిని చేరుకోవడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం భారతి, సీతానగరం సొసైటీ అధ్యక్షుడు చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు, కోనే శీను, మట్ట కాపు, చిన కొండేపూడి సొసైటీ అధ్యక్షుడు కాండ్రు శేఖర్, దాసరి రమేష్, మాజీ జడ్పిటిసి కాండ్రు శ్రీనివాస్, గట్టి సత్యనారాయణమూర్తి, గెద్దాడ త్రిమూర్తులు, రఘుదేవపురం గ్రామ సర్పంచ్ ఇందుగు మెల్లిచంద్ర లీల, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచఎయిడ్స్,డే దినోత్సవం

- వైద్యశాలడాక్టర్,నీలుఫర్,వైద్యశాలసిబ్బంది.



**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.1** మండలంలోని రేఖపల్లి,ప్రభుత్వవైద్యశాల డాక్టర్,నీలుఫర్,వైద్యశాల సిబ్బంది.ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచఎయిడ్స్,డే దినోత్సవంనిర్వ హించడంజరిగింది.అనంతరం రేఖపల్లిప్రభుత్వ వైద్యశాలనుండిరేఖపల్లి జంక్షన్,వరకునినాదాలు చేస్తూర్యాలీ చేశారు.ప్రపంచ ఎయిడ్స్,డే దినోత్సవం లోబాగంగానా లక్ష్యం ఎయిడ్స్,లేని సమాజం, ఎయిడ్స్,వ్యాధికు మందు లేదు.నివారణ ఒక్కటే మార్గం,ఆరోగ్యంమే మహా భాగ్యం,ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు. అంటించుకొనే వ్యాధి, తరిమికొడదాం,తరిమి కొడదాం ఎయిడ్స్,వ్యాధిని తరిమికొడదాం,అంటూ రేఖపల్లి జంక్షన్,వద్దమానవ హారంచేపట్టి ఎయిడ్స్,వ్యాధిపై ప్రజలకుఅవగాహన కల్పించారు.కె.జీ.బి.వి.విద్యా లయంలోవిద్యార్థిను లకుఎయిడ్స్,వ్యాధిపై అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలోఆయుర్వేదిక్,డాక్టర్ స్వర్ణలత,పి.హెచ్. ఎన్.భద్రకాళి,ఎం.ఎల్.హెచ్.పి.లు,మంగ,పోచమ్మ, అనూష, హెచ్.ఎ.లు శ్రీనివాస్,రత్తయ్య,సత్యనారా యణ,సతీష్,ఎ.ఎన్.ఎం.లు చంద్రమ్మ,పార్వతి, వెలుగుసిబ్బంది,ఆశలు తదితరులుపాల్గొన్నారు.

## ఎన్టీఆర్,భరోసా పెన్షన్,లనుఅందజేత



**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.1:** రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలుమేరకు రంపచోడవరంనియోజకవర్గం ఎమ్మెల్యే,మిరియాల శిరీషదేవి,చూచనలుమేరకు మండలంలోని రేఖపల్లిపంచాయితీపరిదిలోని ఉమ్మడివరం గ్రామంలోసోమవారంటిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షులు బీరకసూర్యప్ర కాశరావు,టి.డి.పి.ఎస్.టి.సెల్,అధ్యక్షులు సవలంరాజేంద్రప్రసాద్,సోడి వెంకటరమణ మూర్తి,సచివాలయం సిబ్బంది,ఆద్వర్యంలో ఎన్టీఆర్,భరోసాపెన్షన్,లను పెన్షన్,దారులకు అందజేశారు.ఈకార్యక్రమంలోఉమ్మడివరం పెన్షన్,దారులుతదితరులుపాల్గొన్నారు.

## అడ్డతీగల లో వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ...




**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్01:** అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన సదస్సు, మరియు ర్యాలీ కౌన్సిలర్ నారే వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమం లొ వాసు మాట్లాడుతు ప్రతి ఏడాది డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు . హెచ్ఐవి (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్) ఎయిడ్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, దీని వలన ప్రభావితమైన వారికి మద్దతు ఇవ్వడం ఈ రోజు లక్ష్యం అని హెచ్ఐవి ఒక వైరస్,ఇది శరీరం రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది ఎయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్) గా మారుతుంది అని అన్నారు. అలాగే హాస్పిటల్ ప్రాంగణం నుంచి వాల్మీకి బొమ్మవరకు శ్లోగన్స్ చెప్పుకుంటు, వాల్మీకి సెంటర్ లో హాస్పిటల్ స్టాఫ్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు.
ఈ ర్యాలీలో డాక్టర్ పి.సతీష్ మాట్లాడుతు ఎవరైనా ఇలాంటి బారిన పడిన వారికీ మన హాస్పిటల్ లొ మందులు ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుంది అని, ఇది నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుంది అని,
హెచ్ ఐ వి వారి సూదులునువేరొకరి ఉపయోగించడంద్వారా,
హెచ్ ఐ వి సోకిన తల్లి నుండి బిడ్డకు సంక్రమించడం,
హెచ్ ఐ వి సోకిన రక్తం వేరొకరికి ఇవ్వడం ద్వారా,
హెచ్ఐవి సోకిన వారు కండోమ్ లేకుండా మరొకరితో లైంగిక సంపర్కం చెయ్యడం ద్వారా హెచ్ ఐ వి వ్యాధి వస్తుంది అని డాక్టర్ సతీష్ తెలిపారు . అలాగే ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంచడం, వ్యాదిగ్రత్తులు పట్ల వివక్షణ తగ్గించేలా చర్యలు చేపట్టడం మనందరి బాధ్యత అని, బాధితులకు అండగా నిలబడడం,మానవత్వంతో వారిని ఆదరిద్దాం అని డాక్టర్ సతీష్ తెలిపారు . ఈ కార్యక్రమం లొ అడ్డతీగల మండల లీగల్ కమిటీ నుంచి పేరా లీగల్ వాలంటీర్ బెలం సత్యనారాయణ, హాస్పిటల్ లింక్ ఎ ఆర్ టి సెంటర్ సునీత, ఆర్ ఎన్ టి సి పి లక్ష్మి,హెడ్ నర్స్, రామకృష్ణ,ఎస్ యన్. సి యు స్టాఫ్, వెంకటలక్ష్మి, రవణ రెడ్డి, రాజేష్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,డిసెంబరు 1:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం బర్రింకలపాడు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేపట్టారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటి యాకులగూడెం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు ఇసుక లారీలు సీజ్



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబరు 1:** అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి క్రాంతికుమార్ తెలిపారు. సోమవారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఈ లారీలను గుర్తించినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుండి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### కాజులూరు ప్రాంతంలో రేపు విద్యుత్ అంతరాయం

**కాజులూరు, పెన్ పవర్,డిసెంబర్ 01:**కాజులూరు 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని కాజులూరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం గ్రామాలు,కాజులూరు ఇండస్ట్రియల్ ఏరియా ఆక్వా సర్వీసులకు డిసెంబర్ 2వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడనున్నది.కుయ్యేరు నుండి కాజులూరు వరకు కొత్త లైన్ వేయుటకు నిర్వహణ పనులు చేపట్టడంతో ఈ విద్యుత్ నిలిపివేత జరగనున్నట్లు ఏపీ ఈపీడీసీ ఎల్ ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉదయ భాస్కర్ తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన అభ్యర్థించారు.

# సామజిక పింఛన్లు భరోసా ఎన్టీఆర్ ఘనతే.

**ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి**



**రంపచోడవరం/ గంగవరం ,పెన్ పవర్, డిసెంబరు1**
పింఛన్లు పంపిణీ ద్వారా సామజిక భరోసా కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుగారిదే అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. మండలంలోని రంప పంచాయతీలో సోమవారం ఆమె నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాబీ సౌజన్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె లబ్ధిదారుల గృహలకు వెళ్లి నేరుగా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ నెలా సక్రమంగా పింఛన్లు అందుతున్నాయా లేదా అని వారి యోగక్షేమాలు అడుగుతూ ఆప్యాయంగా పలకరించారు. అలాగే సామజికంగా నిరాశ్రయులుగా వున్న వారికి ఆర్ధికంగా భరోసా కల్పించాలన్న సంకల్పం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ గారి దే అన్నారు. ప్రస్తుత పరిస్థితులు రీత్యా లబ్ధిదారులకు అందించాల్సిన పింఛన్లు క్రమ క్రమంగా పెంచుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పధంలో నడిపిస్తున్న నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తున్న కూటమి సర్కార్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలపాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలు త్రాగునీరు, రహదారులు, గృహ నిర్మాణాలు వగైరా విషయాలు ఆమె దృష్టిలో పెట్టగా వెంటనే స్పందించిన ఆమె సంబంధిత శాఖల అధికారులకు చెప్పి పరిస్కారం చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టిలో పెడితే పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, నాగన్న దొర,సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్న దొర, సభ్యులు సిద్దా వెంకన్న, సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై. నిరంజనీదేవి, క్లస్టర్ ఇంచార్జి కొమరం బుచ్చి దొర, సుంకర అబ్బులు రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు నాగన్న దొర, రమణ, గణపతి రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ రాజుబాబు,పలు ప్రభుత్వం శాఖల అధికారులు అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో వేకువ జామునే పెన్షన్ల పంపిణీ



**ఏలూరు డిసెంబర్ 1 పెన్ పవర్ :** దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అర్హులైన ప్రజలందరికీ పెన్షన్లను పంపిణీ చేశారు. రాష్ట్రం గత ప్రభుత్వంలో ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను తొలగించుకుంటూనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒకటవ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయరాయి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు బొప్పన సుధ, కూటమి పార్టీల నాయకులు చిలకలపూడి రమేష్, కమ్మ నానాజీ, చిలకలపూడి సురేష్, బలుసు కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి సాయి పవన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ద్రాక్షారామంలో కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి వర్ధంతి



**రామచంద్రపురం,పెన్ పవర్, డిసెంబర్ 01:**ద్రాక్షారామలో కామ్రేడ్ గుర్రాల పరం జ్యోతి 20వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ప్రారంభంలో ఆయన స్థూపానికి కుటుంబ సభ్యులు, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. అనంతరం సీపీఐ (ఎం%-%ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి విపత్కర పరిస్థితుల్లో పరం జ్యోతి ఆశయాల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.వేలంపాలెంకు చెందిన పరం జ్యోతి విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల కోసం పోరాడి, రైతు%-%కూలీ ఉద్యమాలకు జీవితాంతం అంకితమయ్యారని వక్తలు గుర్తుచేశారు. వ్యవసాయ కూలీల వేతనాల పెంపు, భూ హక్కులు, ఇండ్ల స్థలాల కోసం అనేక గ్రామాల్లో ఆయన చేసిన పోరాటాలు వేలాది పేద కుటుంబాలకు న్యాయం చేశాయని తెలిపారు. దళితులపై దాడులు, అన్యాయాలపై ఆయన నిస్సంకోచంగా నాయకత్వం వహించారని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం జల్%-%జమీన్%-%జంగిల్ హక్కులను హరిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలపై దమనకాండ నడుస్తోందని, మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తోందని నాయకులు విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం ఉద్యమాల్లోనే ఉందని, పరం జ్యోతి స్ఫూర్తిగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. సభలో అరుణోదయ సాంస్కృతిక బృందం పాటలతో చైతన్యం కల్పించగా, ఐఎఫ్టీయూ, జై భీమ్ సంక్షేమ సంఘం, పీడీయస్యూ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పోటీల్లో ప్రతిభ చూపిన గృహిణి



**టి.నరసాపురం, పెన్ పవర్, డిసెంబర్ 1:** మండలానికి చెందిన గృహిణి భగవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ చూపింది. కర్ణాటక రాష్ట్రం మైసూరు అవధూత దత్త పీఠం లో జరిగిన పోటీల్లో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు జిల్లా టి.నరసాపురానికి చెందిన మండం వెంకట మహాలక్ష్మి ఏడాదిగా భగవద్గీతను నిత్యం పారాయణ చేస్తున్నారు. ఇటీవల అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహాలక్ష్మి పాల్గొని భగవద్గీతను అలవోకగా ఉచ్చరిస్తూ ఉత్తమ ప్రతిభను కనపర్చారు. తన సంవత్సరం కష్టం విజయం పొంది , విజేతగా నిలిచి గోల్డ్మెడల్ సాధించారు. సోమవారం గీతా జయంతి సందర్భంగా మైసూరు ఆశ్రమంలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా గోల్డ్మెడల్ను, సర్టిఫికెట్ను అందుకున్నారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ గ్రహీత మహాలక్ష్మి మాట్లాడుతూ భగవద్గీతను సరిగ్గా అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టగలిగితే మానసిక, శారీరిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మనిషిని ఉద్దరించడానికే భగవంతుడు తన వాక్కు ద్వారా భగవద్గీతను అందించారని, గీతాపఠనం జీవన విధానాన్ని మార్చే సాధనం అన్నారు. మనిషితో పాటు సమాజాన్ని సైతం ఉన్నత విలువలతో ముందుకుతీసుకువెళ్లగలిగే దిక్సూచి భగవద్గీత అని, ప్రతీ ఒక్కరూ భగవద్గీత పారాయణం చేయాలన్నారు. ఏడాది పాటు నిత్యపఠనం ద్వారానే తనకు విజయం చేకూరిందని, ఈ క్రమంలో తనలో సైతం ఎంతో మార్పును సాధించగలినట్లు చెప్పారు. భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు. టి.నరసాపురం గ్రామపెద్దలు, ప్రముఖులు మహాలక్ష్మిని అభినందించారు.

## ఏలేశ్వరం లో ఫెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్1:** స్థానిక ఐదో వార్డ్ లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సోమవారం పాల్గొన్నారు.
ఇటీవల మృతి చెందిన పసుపులేటి బాబ్జి, భార్యను కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి 50 కేజీలు బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి బాబి, పెంటకోట మోహన్, బి. గోపి, ఎం ఎన్ స్వామి, పెంద్ర శ్రీను, జొన్నాడ వీరబాబు పాల్గొన్నారు.

## గొండోలు పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ...



**అడ్డతీగల, పెన్ పవర్ ,డిసెంబర్01:** సోమవారంఉదయం గొండోలు గ్రామ పంచాయతీ, చేనుపాకలు గ్రామం లోఎన్ టి ఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమం అడ్డతీగల ఎంపీడీవో కుమార్ పంపిణీ చేశారు. సాయంత్రం 4 గంటల వరకు మండలం మొత్తం 5240 పింఛను దారులకు గాను 4639 (88.53%) పంపిణీ చేశారు. మిగిలిన 601 సోమవారం, మంగళవారం పూర్తి స్థాయిలో పంపిణీ చేయవలసినదిగా గ్రామ సచివాలయం సిబ్బందిని ఎంపీడీవో కుమార్ ఆదేశించారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి




**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబరు 1 :** ఆటోలు నడిపే ప్రతి ఒక్కరు రహదారి నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై వి క్రాంతికుమార్ సూచించారు. సోమవారం జీలుగుమిల్లి లో ఎల్లమ్మ గుడి వద్ద ఆటో యూనియన్ సభ్యులతో సైబర్ నేరాలు ఫోక్సు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు .సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆటోలు నడిపేటప్పుడు యూనిఫామ్ ధరించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఫోక్సో చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి మీకు ఓటిపి వచ్చింది పార్సెల్ వచ్చింది, లోన్ మంజూరు అయ్యింది అంటే చెప్పకూడదని అన్నారు, సెల్ ఫోన్ ద్వారా ఎక్కువగా మోసాలు జరుగుతాయని కనుక ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు దేవుడు శ్రీను, గౌరవ అధ్యక్షులు కేసు బోయిన సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గుల్ల రాజేష్, కార్యదర్శి గోపి, ట్రెజరర్ అందుగల వర్మ, సీనియర్ సభ్యులు మేకల శ్రీను, దాసరి ఏసు, నేదునూరి లక్ష్మీపతి, కే రామారావు ,మేకల దుర్గారావు, పలగానే లక్ష్మణ్, మరో 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహనతోనే రక్షణ

- కాకినాడలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం
- పలు కళాశాలల విద్యార్థులు భారీ ర్యాలీ




**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 01:**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని కాకినాడ జిల్లాలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్, లెప్రసీ విభాగం ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద డీఎంహెచ్ఓ డా. జె. నరసింహ నాయక్ ర్యాలీని ప్రారంభించి బెలూన్లను ఎగురవేశారు. ర్యాలీ అక్కడ నుండి స్థానిక బాలాజీ చేరువు వరకు కొనసాగి,పాఠశాల -కళాశాల విద్యార్థులు,పారామెడికల్ విద్యార్థులు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు.తరువాత కలెక్టరేట్ గౌతమి సమావేశ హాలులో ఎయిడ్స్ ప్రభావిత పిల్లలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ట్రైనీ కలెక్టర్ మానీషా, డీఎంహెచ్ఓ నరసింహ నాయక్, రాష్ట్ర రెడ్‌క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఓఎన్జీసీ,బీమాభాయి మహిళా మండలి అందించిన పోషకాహార కిట్లను చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు,స్వచ్ఛంద సంస్థలకు జ్ఞాపికలు,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మానీషా మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల అవగాహన పెంపొందించు కోవడం ద్వారానే వ్యాధి వ్యాప్తిని అడ్డుకట్టవేసి, బాధితులకు అండగా నిలుస్తామని చెప్పారు.ఎయిడ్స్ బాధితులు జీవనశైలిలో మార్పులు చేసుకుంటే సాధారణ జనుల్లా ఆరోగ్యంగా జీవించవచ్చని ఆమె పేర్కొన్నారు. డీఎంహెచ్ఓ నరసింహ నాయక్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అపోహలను పోగొట్టి, సమయానికి మందులు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చున్నారు. ఈ సంవత్సరం ఎయిడ్స్ దినోత్సవం "హెచ్ఐవి పరీక్ష చేయించుకోండి, సమాచారం పొందండి,సురక్షితంగా ఉండండి" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర రెడ్‌క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ ఎయిడ్స్ బాధిత చిన్నారులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సమాజంలో హెచ్ఐవి పై అపోహలు తొలగించాలి.




**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 1:** సమాజంలో హెచ్ఐవి పై ఉన్న అపోహల తొలగించి అవగాహన పెంచాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి సునీత పిలుపునిచ్చారు. స్థానిక డిగ్రీ కళాశాల లో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటో తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించ బడుతుందని, హెచ్ఐవి పై అవగాహన పెంచి అపోహను తొలగించాలన్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారం గా ఏర్పడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దేవంలో కోటి సంతకాల సేకరణలో తోట



**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 1:**పెద్దేవం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం పెద్దేవం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకి మద్దతుగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పెద్దేవం గ్రామంలోని నాలుగో వార్డ్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, వైసీపీ బూత్ కమిటీ కన్వీనర్ కోడి గంగారావు, నల్లాకుల వేణు గోపాల్ కృష్ణ, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు వీర వెంకట సత్యనారాయణ, తోట సోమేశ్వరరావు, రామాయణపు త్రిమూర్తులు, వేము రామారావు, బెజవాడ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ కమిషనర్‌ను ఐక్యవేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు




**కాకినాడ, డిసెంబర్ 1,పెన్ పవర్:** కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్‌ను దళిత, గిరిజన, బీసీ, ముస్లిం, క్రైస్తవ ఐక్యవేదిక సభ్యులు ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రతినిధులు నగరంలో నిరుపేదలు అధికంగా నివసించే కాలనీలలో మౌలిక వసతులు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఆ ప్రాంతాల్లో తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను గుర్తించి, ప్రజా అవసరాల పట్ల చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు డోకుబుర్ర భద్రం మాస్టర్, సాపే సుధాకర్, షేక్ హుస్సేన్, సిద్ధాంతపు రాజు, నందికి వీరబాబు, మాచగిరి రాంబాబు, అమలదాస్ నూకరాజు, ఆవుపాటి ఉమా శంకర్, చేబ్రోలు రాఘవులు, బోనగిరి బాలభద్రరావు,శివ, సంతోష్,రాజు, వినయ్ తదితరులు పాల్గొని కమిషనర్‌కు అభినందనలు తెలిపారు.

## తాళ్లపూడిలో గీతా జయంతి వేడుకలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 1:**భగవద్గీతను ప్రతీ ఒక్కరూ ఒక్కసారైనా చదవాలని, ఎన్నో గొప్పవిషయాలు గీతా గ్రంథంలో ఉన్నాయని టి.టి.డి హిందూ ధర్మ ప్రచార పరిషత్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఫోగ్రామ్ అసిస్టెంట్ ఓరుగంటి నరసింహ యోగి పేర్కొన్నారు. గీతాజయంతి వేడుకల్లో భాగంగా టి.టి.డి.ఆధ్వర్యంలో శ్రీల ప్రభుపాద భజన కుటీర్ తాళ్లపూడిలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు.

మూడు విభాగాలుగా పోటీలు నిర్వహించి, తొమ్మిది మంది విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, టిటిడి ప్రచురించిన పుస్తకాలను బహుమతిగా అందించారు. పరస రాధాకృష్ణ, సంకర్షణ సురేష్ దాస్, బలభద్ర సుందర దాసు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

హైస్కూల్ విభాగంలో చెరుకూరి కావ్యశ్రీ, గోకవరపు లక్ష్మీ సహస్ర, కే.తరుణీ సంధ్యన, కాలేజీ విభాగంలో శ్రీరంగం లలిత, శ్రీరంగం భాగ్యశ్రీ, భోగవల్లి భాగ్యశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. నా జీవితంపై భగవద్గీత ప్రభావం అనే అంశంపై జరిగిన పోటీలో గోకవరపు ప్రమీల, సిహెచ్ సౌభాగ్యవతి రేవతీ దేవి, పట్నాల పద్మావతీ దేవి విజేతలుగా నిలిచారు.

## సరిహద్దు భద్రతా దళం సేవలు మరువలేనివి




- భారత సరిహద్దు భద్రతా దళాల ఆవిర్భావ దినోత్సవం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 01:**భారత సరిహద్దు భద్రతా దళం (%దీూఖీ%) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సత్యవతి నగర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ కాళ్ళ గోపి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు, %జ=ాఖీ% మాజీ అధికారి అడ్డగర్ల సురేష్ కుమార్, మానవత నాయకులు మానేపల్లి కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

%దీూఖీ%లో విశేష సేవలు అందించి పదవీ విరమణ అనంతరం డైమండ్స్ లయన్స్ క్లబ్‌లో సేవలు అందిస్తున్న లయన్ ఆకుల సతీష్ నాయుడును శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించడంతో పాటు లయన్స్ పిన్ మరియు మొక్కను అందించారు.

ఈ సందర్భంగా లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రధానంగా దేశ భూభాగ సరిహద్దులను రక్షించడం, అంతర్జాతీయ నేరాలను నిరోధించడం, అంతర్గత భద్రతకు తోడ్పడటం దీని ప్రాథమిక ధ్యేయం. 1965 ఇండో-పాక్ యుద్ధం అనంతరం %దీూఖీ% స్థాపించబడింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత సైన్యం శక్తి ప్రపంచానికి తెలియజేసింది అని అన్నారు. %దీూఖీ% లో సేవలందించిన లయన్ సభ్యులను సత్కరించడం గౌరవంగా భావిస్తున్నట్టుగా తెలిపారు.

మానేపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ

%దీూఖీ% దళాలు సేవలు మరువలేనివి. ఎండనక, వాననక, పగలనక, రేయనక నిరంతరం అప్రమత్తంగా నిలిచి దేశాన్ని శత్రువుల నుండి కాపాడుతున్నారు. మనం స్వేచ్ఛగా జీవించే పరిస్థితి వారివల్లే సాధ్యమైంది. సైనిక దళాలకు మనం చేసిన ఋణం ఎప్పటికీ తీర్చలేం అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

%జ=ాఖీ% మాజీ ఉద్యోగి అడ్డగర్ల సురేష్ మాట్లాడుతూ

ఈ కార్యక్రమం ద్వారా జవాన్లకు ఇచ్చిన గౌరవానికి లయన్ కాళ్ళ గోపికృష్ణ, లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో అభయం లియో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాళ్ళ కార్తీక్ ధర్మతేజ, వార్డు నాయకులు మురళీ, ముకేశ్, %బాఎ% రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ 'మన్ కి బాత్'ను స్ఫూర్తిగా తీసుకోవాలి

బిజెపి నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 01:**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినెల చివరి ఆదివారం నిర్వహిస్తున్న 'మన్ కి బాత్' కార్యక్రమాన్ని విద్యార్థులు, యువత తప్పకుండా వీక్షించి స్ఫూర్తిగా తీసుకోవాలని బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో మన్ కి బాత్ 128వ భాగం ప్రసారాన్ని వ్యవస్థీకృతంగా వీక్షించారు.

ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ

దేశంలోని విభిన్న ప్రాంతాల్లో సంస్కృతి, సాంప్రదాయాలు, క్రీడలు, శాస్త్రసాంకేతిక, వ్యవసాయ రంగాల్లో ప్రతిభను ప్రదర్శిస్తున్న వారిని గుర్తించి ప్రధానమంత్రి మన్ కి బాత్ ద్వారా ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువత దేశ నిర్మాణంలో పాత్రను అవగాహన చేసుకోవడమే కాకుండా సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చు అని చెప్పారు.

పార్లమెంటరీ మీడియా ప్రతినిధి నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ గత పన్నెండున్నర సంవత్సరాలుగా నిరాటంకంగా మన్ కి బాత్ కార్యక్రమం నిర్వహిస్తూ, ప్రజల సూచనలు, సమస్యలు నేరుగా స్వీకరిస్తున్న అరుదైన అవకాశం ఇది అని తెలిపారు. మన్ కి బాత్ ద్వారా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు, రైతులు, ఉపాధ్యాయులు, మహిళలను ప్రధానమంత్రి దేశానికి పరిచయం చేసి పద్మశ్రీ వంటి అవార్డులతో సత్కరించారని గుర్తుచేశారు.

కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, ఆత్మనిర్భర్ ఇంచార్జ్ రామగాని సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ, యువమోర్చా ఉపాధ్యక్షుడు కంచర్ల రాజా, పెంటపాడు మండల కార్యదర్శి ఆరాధ్యుల అంజి తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకున్న ఏపీ నిట్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 01:**తాడేపల్లిగూడెం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) పరిశోధన, సాంకేతికత, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలతో మూడు సంస్థలతో అవగాహన ఒప్పందాలు ( ఎం ఓ యులు) చేసుకుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆంధ్రప్రదేశ్, వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన మిల్టన్ సోనిక్ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సోమవారం ఈ ఒప్పందాలు కుదిరాయి.

ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణారావు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ డిస్టిక్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ టీవీ సూర్యప్రకాశ్ రావు, డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బీ. శ్రీనివాసులు, మిల్టన్ సోనిక్ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బీ. మహేందర్ ఎం ఓ యు పత్రాలపై సంతకాలు చేసి ఒకరికొకరు మార్పిడి చేసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ రమణారావు, "విద్యార్థుల్లో భాగస్వామ్యాన్ని పెంచేందుకు, పరిశోధన, ప్రాజెక్టుల అభివృద్ధికి, విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య సాంకేతిక సమన్వయం కోసం ఈ ఒప్పందాలు కీలకంగా ఉంటాయి" అని చెప్పారు. బీటెక్ 3, 4వ సంవత్సర విద్యార్థులు మరియు ఎం.టెక్ విద్యార్థులకు ఇవి మరిన్ని అవకాశాలు అందజేస్తాయని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 35 ఎం ఓ యు లు ఉన్నాయని, తాజా ఒప్పందాలతో ఆ సంఖ్య 38కు చేరుకుందని వెల్లడించారు.

కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రమణారావును శాలువాతో సత్కరించారు. ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి. రవికిరణ శాస్త్రి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, అసోసియేట్ డీన్ డాక్టర్ వినోత్ కుమార్ రాజా కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి. దినేష్ శంకర్ రెడ్డి, డాక్టర్ ధనుంజయరావు, డాక్టర్ ఎం. మాధవి, డాక్టర్ బి. ప్రసన్నకుమార్, డాక్టర్ వి. సందీప్, డాక్టర్ ఎన్. జయరామ్, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ కే. హిమబిందు,

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సభ్యులు హేమంత్ కుమార్, చిన్ని ప్రకాష్, పాండురంగ, శ్రీనివాస్ శిరీష, అరుణ కుమారి, గాయత్రి దేవి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట జెడ్పీ .పి .హెచ్ గర్ల్స్ హైస్కూల్‌లో డ్రగ్స్-సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు




**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్1:**కొత్తపేట జెడ్పీ పి గర్ల్స్ హైస్కూల్‌లో సోమవారం డ్రగ్స్ ప్రమాదాలు, సైబర్ క్రైమ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రావులపాలెం సీఐ విద్యాసాగర్, కొత్తపేట ఎస్ఐ ఎస్. సురేందర్,స్కూల్ హెచ్‌మ్ సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. విద్యార్థినులకు డ్రగ్స్ దుష్ప్రభావాలు, వ్యసనపు ప్రమాదాలు, యువతలో మాదక ద్రవ్యాలు ఎలా భవిష్యత్‌ను దెబ్బతీస్తాయో ఉదాహరణలతో వివరించారు. అలాగే సైబర్ మోసాలు, సోషల్ మీడియాలో గుర్తు తెలియని లింకులు, ఓ.టి.పి మోసాలు, అకౌంట్ హ్యాకింగ్ వంటి ప్రమాదాల నుంచి ఎలా రక్షించుకోవాలో సూచనలు ఇచ్చారు.తల్లిదండ్రులకు చెప్పకుండా అపరిచితుల సమాచారాన్ని నమ్మకూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పదమైన ఆన్లైన్ కార్యకలాపాలను వెంటనే బాధ్యత వహించే ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. యువత భవిష్యత్తు రక్షణకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు.సదస్సులో విద్యార్థినులు ప్రశ్నలు అడిగి చురుకుగా పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది అధికారులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్‌కు అవార్డులు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 01:**

తాడేపల్లిగూడెం ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ సమాజ ఆరోగ్యాభివృద్ధి కోసం చేస్తున్న విశేష సేవలను గుర్తించి వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతిష్ఠాత్మక అవార్డులతో సత్కరించింది. 2025 సంవత్సరంలో చేసిన కార్యాచరణలను పురస్కరించుకుని మహిళా వాకర్స్ అధ్యక్షురాలికి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ క్లబ్ అవార్డు, బెస్ట్ సెక్రెటరీ అవార్డులను ప్రదానం చేశారు.

ఈ అవార్డులను గత ఆదివారం నెల 30వ తేదీన భీమవరం కాస్మోపాలిటన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పి. ప్రభావతి, డిస్ట్రిక్ట్ గవర్నర్ రామరాజు వారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

అలాగే వనచర్ల నాగేంద్ర ప్రసాద్‌కు ఎక్సలెంట్ డిస్ట్రిక్ట్ %ూా=ా% అవార్డు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కె. మేరీ వజ్రమ్మ, కె. గంగారత్నం, వాకర్స్ మాజీ గవర్నర్ కె. నరసింహమూర్తి, కోపల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణ మనందరి బాధ్యత




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 1 :** ఎయిడ్స్ నివారణ మనందరి బాధ్యతని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయ నుంచి గుర్రాల సెంటర్ వరకు విద్యార్థినీ, విద్యార్థులు భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసా నివ్వడంద్వారా వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపవచ్చని, ఇందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నిరోధించగలమన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సక్రమమైన మార్గం అనుసరించడం ద్వారా సాధారణ వ్యక్తులు ఏవిధంగా జీవించగలుగుతున్నారో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కూడా అలాగే జీవించగలుగుతారని తెలిపారు. అపోహలు, ఊహాగానాలకు తావులేకుండా క్రమం తప్పకుండా మందులు వేసుకొని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆయుర్దాయం పెరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు వి. ప్రేమలత, రాజ్యలక్ష్మి, మధుబాల, జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ, కార్యదర్శి కుంచే నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారునితో మాట్లాడకుండా ఫిర్యాదును ముగించరాదు

ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 1**

స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 10 అర్జీలను ఆయన స్వీకరించారు. పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ అధికారులకు సూచించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. ఫిర్యాదుదారునితో మాట్లాడకుండా ఫిర్యాదును ముగించరాదన్నారు. .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ కొత్త ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు టీడీపీ తరఫున శుభాకాంక్షలు: సానా సతీష్ బాబు



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 1:** రాజ్యసభ కొత్త ఛైర్మన్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్‌కు తెలుగుదేశం పార్టీ తరఫున రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పార్లమెంట్ సమావేశంలో మాట్లాడిన సానా సతీష్ బాబు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాజ్యసభ కార్యక్రమాలకు టీడీపీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాధాకృష్ణన్ విశాల అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.దేశ అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాలు,ప్రజా సంక్షేమంపై చర్చలు నిర్మాణాత్మకంగా,సమర్థవంతంగా సాగేందుకు టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. రాధా కృష్ణన్ పదవీకాలం ఫలప్రదంగా, ప్రభావవంతంగా సాగి దేశ ప్రజాస్వామ్యం లో కొత్త మైలురాయిగా నిలవాలని సానా సతీష్ బాబు ఆకాంక్షించారు.

## భగవద్గీత మానవాళికి జ్ఞానాన్ని అందిస్తుంది



వెలగా కళ్యాణి ప్రసాద్

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 1.** సామాన్య ప్రజానీకానికి సైతం జ్ఞానాన్ని అందించేది భగవద్గీత మాత్రమేనని ఇస్కాన్ భగవద్గీత పాఠశాల లెర్న్ గీత లీవ్ గీత మెంటల్ వెలగా కళ్యాణి ప్రసాద్ అన్నారు. గీతా జయంతిని పురస్కరించుకుని గోపాలపురం, వాదాలకుంట గ్రామాలలో సోమవారం భగవద్గీత వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెంటల్ కళ్యాణి ప్రసాద్ మాట్లాడుతూ దేవాది దేవుడైన శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి దిశా నిర్దేశం చేయడానికి అర్జునుడిని మాధ్యమంగా ఉంచాడన్నారు. శ్రీకృష్ణుడు వారు భగవద్గీతను అర్జునుడికి మార్గశిర శుద్ధ ఏకాదశి రోజున బోధించడం అన్నారు. భగవద్గీత సృష్టి ఆరంభంలోనే శ్రీకృష్ణుడు మొదటిసారి సూర్యదేవుడికి మానవ జీవన ఆధార గ్రంథముగా అందించారన్నారు. భగవద్గీత ఈశ్వర, జీవ, ప్రకృతి, కాలము, కర్మ అనే ఐదు ముఖ్య విషయాలను బోధిస్తుందన్నారు. సృష్టిలో ప్రతి జీవి ఆత్మ స్వరూపమని అటువంటి ఆత్మను గురించి కేవలం భగవద్గీతలో మాత్రమే ఉంటాదన్నారు. భగవద్గీత గొప్ప ఆత్మవిజ్ఞాన శాస్త్రము అని శాస్త్రవేత్తలు ఐనస్టీన్,అల్డౌస్ హుక్లె,హెర్మన్ హేసి తదితరులు అంగీకరించాలన్నారు. ఇటువంటి పరమ పవిత్రమైన భగవద్గీత జ్ఞానం ప్రజలకు అందించాలని పూజ్య గురువులు డాక్టర్ లక్ష్మీ దార్ బెహరా ఆదేశాలతో భగవద్గీత వితరణ కార్యక్రమం చేపట్టామన్నారు. మన దేశానికి చెందిన స్వతంత్ర సమరయోధులు గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, బాలగంగాధర్ తిలక్ తదితరులు భగవద్గీతను ఆదర్శంగా తీసుకుని జీవించారని పేర్కొన్నారు. అయితే భగవద్గీత జ్ఞానాన్ని సామాన్య మానవాళికి అందించాలని స్వయంగా శ్రీకృష్ణ భగవానుడు పేర్కొనడం విశేషం అన్నారు ఈ కార్యక్రమంలో మీనాక్షి, రుక్మిణి, బాలమణి, లలిత, కుసుమ, దేవి మొదలైన వారు పాల్గొన్నారు.

## కుంభమేళా తలపించిన తాడేపల్లిగూడెం హిందూ సమ్మేళనం

జై శ్రీరామ్ అంటూ మార్మోగిన సభ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 01.** తాడేపల్లిగూడెం పట్టణంలో ఆద్యంతం కన్నుల పండుగగా, జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన హిందూ సమ్మేళనం కుంభమేళాను తలపించేలా ఘనంగా నిర్వహించారు. సుమారు 5000 మంది హిందూ బంధువులు ఒక్కచోట చేరి, కార్యక్రమాన్ని మహోత్సవంలా మార్చారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగింపు వరకు సుమారు మూడు గంటలపాటు ఎటువంటి గందరగోళం, శబ్దం, అసౌకర్యం లేకుండా ఫిండ్రాప్ సైలెంట్ వాతావరణంలో ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ , వి హెచ్ పి, హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ముక్కామల పీఠ వ్యవస్థాపకులు శ్రీధర స్వామీజీ, శశి విద్యాసంస్థల అధిపతి గోపాలకృష్ణ, సంఘ ప్రముఖ్ భాగయ్య, మాతృమూర్తి అనురాగ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీధర స్వామీజీ సనాతన ధర్మం, వేదాలు, శాస్త్రాల్లోని ఆచరణీయ సూత్రాల గురించి విపులంగా వివరించి భక్తులను అలరించారు. తరువాత మాట్లాడిన సంఘ ప్రముఖ్ భాగయ్య గారి ఉపన్యాసం




వరదలా ఉప్పొంగి సభలో ఉన్న వారందరినీ కట్టిపడేసింది. హిందూ ధర్మ మహిమను ఉద్ఘాటిస్తూ, వినసొంపుగా సాగిన ఆయన ప్రసంగం ఎంతో ప్రేరణనిచ్చింది. వక్తలుగా గట్టి మాణిక్యాలరావు, వేమూరి రామం కూడా తమ వ్యాఖ్యానాలతో సభను అలరించారు. హిందూ సమ్మేళనం నిర్వహణలో మర్ల విశ్వనాథ శర్మ సమితిలో చేరడం ఆనందదాయకమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## మానవాళి మనుగడకు మార్గదర్శకం శ్రీమద్భగవద్గీత



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 1:** మానవాళి మనుగడకు మార్గదర్శకం శ్రీమద్భగవద్గీత అని భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షుడు, సనాతన ధర్మ గీతా ప్రచారకులు మల్లిఖార్జునస్వామి పేర్కొన్నారు. మార్గశిర శుద్ధ ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలోని శ్రీకృష్ణ మందిరంలో గీతా జయంతి పర్వదినాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా యువజన సంఘం అధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గీతా జ్ఞాన యజ్ఞం కార్యక్రమంలో మల్లిఖార్జునస్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచ మానవాళికి భగవాన్ శ్రీకృష్ణ మహాప్రభువు స్వయంగా అందించిన మహాకావ్యం భగవద్గీత అని అన్నారు. పంచమవేదంగా ప్రసిద్ధి చెందిన భారతంలో భగవద్గీత ఒక భాగమని, దీనిలో 18 అధ్యయాలు ఉన్నాయన్నారు. ప్రతీ అధ్యాయం ముగింపులో "ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" అని ప్రవచిస్తారని తెలిపారు. ఉపనిషత్తులు ప్రతిపాదించినది, బ్రహ్మవిద్య, యోగశాస్త్రమని దీని అర్ధమని, అందుకే చాలా మంది దీనిని ఉపనిషత్తుల సారంగా భావిస్తారన్నారు. జీవ తత్వాన్ని తెలుసుకోవటానికి అవసరమైన మొత్తం జ్ఞానం దీనిలోనే ఉందని, కులమతాలతో, దేశప్రాంతాలతో సంబంధం లేకుండా అందరూ అనుసరించదగిన గ్రంథం భగవద్గీతని తెలిపారు. ఎలాంటి సంకటాలు లేని ప్రశాంత జీవితాన్ని గడపటానికి అనుసరించదగిన సాంఖ్య యోగము, కర్మ యోగము, భక్తి యోగము అనే మూడు మార్గాలు దీనిలో ఉన్నాయన్నారు. కురుక్షేత్ర మహా సంగ్రామంలో గీతామృతాన్ని అర్జునుడికి అందజేసిన రోజు మార్గశిర శుద్ధ ఏకాదశి అని, అందుకే ఆ రోజును మంగళకరమైన పర్వదినంగా పరిగణించిన రోజున గీతా జయంతిగా మనం జరుపుకుంటామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఒబిలిశెట్టి కృష్ణ, రమణి, ఒబిలిశెట్టి నాగభూషణం, వెంకట విజయలక్ష్మి, గంటా రామస్వామి, చిక్కం తిరుపతి రాయుడు, పోసిన రామకృష్ణ, తుమ్మూరి రాజా, గవరసాన గణేశ్వరరావు, బచ్చు సత్యనారాయణ, సమితి ఉపాధ్యక్షుడు నేతి వీరభద్రరావు, కార్యదర్శి సత్యకుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి. శ్రీరామమూర్తి

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 1.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులు కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి అన్నారు. మండలంలోని కోమటికుంట గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షులుగా మాకిరెడ్డి బాలమురళీకృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులుగా కట్టుంగి వెంకట్రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఒరిగేటి రాజేష్, యువ నాయకుడిగా తలపు చింటూ లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జిల్లా జనరల్ సెక్రటరీ పటాన్ ఆన్సర్ భాష, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు, నియోజకవర్గ అధ్యక్షులు కాకులపాటి శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ నిట్‌తో అవగాహనా ఒప్పందాలు చేసుకున్న డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం

రైతులకు ప్రయోజనం చేకూర్చే ఆధునిక సాంకేతిక పద్ధతుల అభివృద్ధికి దోహదం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 01:**

వెంకట్రామన్నగూడెంలో ఉన్న డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, లినేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లితో సోమవారం అవగాహనా ఒప్పందం (%వీశీఖ%) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం పత్రాలపై ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణారావు, ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బి. శ్రీనివాసులు సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణారావు

విశ్వవిద్యాలయాలు మరియు పరిశ్రమలతో భాగస్వామ్యం పెంపు ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. పరిశోధకులు, అధ్యాపకులు, బీటెక్ నాలుగవ సంవత్సరం మరియు ఎంటెక్ విద్యార్థులు కలిసి ప్రాజెక్టులపై పని చేయడానికి, ల్యాబ్ పరికరాలు పరస్పర వినియోగానికి ఈ ఒప్పందం తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఈ అవగాహన ఒప్పందం ద్వారా ?? డ్రోన్ టెక్నాలజీ

డ్రైయర్ టెక్నాలజీ

అధునిక నీటి పారుదల పద్ధతులు

పురుగు, తెగుళ్ల గుర్తింపు

పంట కోత పరికరాలు

నానో టెక్నాలజీ

వంటి ఆధునిక వ్యవసాయ-ఉద్యాన సాంకేతికతలపై పరిశోధన, ప్రయోగాలు సాగించి రైతుల ఖర్చు తగ్గించి దిగుబడులు పెంచడంలో సహకారం అందించనుంది.

తరువాత ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణారావును శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమాన్ని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి. రవి కిరణ్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ వినోత్ కుమార్ రాజా కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

కార్యక్రమంలో డాక్టర్ పి. దినేష్ శంకర్ రెడ్డి, డాక్టర్ ధనుంజయ్యరావు, డాక్టర్ ఎం. మాధవి, డాక్టర్ బి. ప్రసన్నకుమార్, డాక్టర్ వి. సందీప్, డాక్టర్ ఎన్. జయరామ్, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ కార్తికేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పీజిఆర్ఎస్ లో 178 అర్జీలు స్వీకరణ

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 1**

జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో 178 అర్జీలు ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో పరిష్కరించడం తప్పనిసరి అన్నారు.

అర్జీల స్వీకరణ, పరిష్కార ప్రక్రియలో సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పట్టణ సేవలు, భద్రత చట్ట సంరక్షణకు సంబంధించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు.ఇందులో రెవెన్యూ 87, పంచాయత్ రాజ్ , గ్రామీణ అభివృద్ధి 39, పోలీసు 12, ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఎస్డిసి పి. భాగ్యవతి, డీఎస్పీ భవ్య కిషోర్, సీపీవో ఎల్. అప్పల కొండ, డీఎల్‌డిఓ పి. వీణాదేవి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్, కాలేజీ బస్‌ల తనిఖీల్లో 10 బస్సులకు నోటీసులు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 01:**

తాడేపల్లిగూడెం పరిధిలోని విద్యాసంస్థలకు చెందిన బస్సులపై ఆర్టీవో విభాగం ప్రత్యేక తనిఖీలు మూడో రోజు కూడా కొనసాగాయి. సోమవారం మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ డి.ఎస్.ఎస్. నాయక్ పర్యవేక్షణలో మొత్తం 50 బస్సులను తనిఖీ చేశారు. వీటిలో 10 బస్సుల్లో పలు లోపాలు గుర్తించడంతో నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

గ్యాస్ సిలిండర్లు పనిచేయకపోవడం, ఎమర్జెన్సీ డోర్లు సక్రమంగా పనిచేయకపోవడం, మెడికల్ ఫస్ట్‌ఎయిడ్ కిట్‌లు లేకపోవడం వంటి కారణాల వలన నోటీసులు జారీ చేసినట్టు పేర్కొన్నారు. గుర్తించిన లోపాలను ఒక వారంలో సరిచేసి మళ్లీ తనిఖీకి హాజరుకావాలని సంబంధిత యాజమాన్యానికి ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన పక్షంలో వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల భద్రత దృష్ట్యా, బస్సులో ప్రమాదం జరిగినపుడు ఎలా స్పందించాలి, ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై డెమో చూపిస్తూ అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com